# పఞ్చగవ్య ప్రాశనమ్




యజమానులు ఋత్విక్కుల సర్వపాపవిముక్తికై గోసంబంధమైన ఐదుద్రవ్యములను(ఆవుపాలు, ఆవు పెరుగు, ఆవునెయ్యి, గోమూత్రము, గోమయము ఈఐదును) మంత్రవిధిగాకలిపి కుశోదకమునుచేర్చి చేయునదిపంచగవ్యప్రాశనము.

ఆచమ్య.... ప్రాణానాయమ్య.... ప్రీత్యర్థం మయాకరిష్యమాణ పరివార దేవతాసహిత శ్రీమదుమామహేశ్వర పాంచాహ్నిక దివ్యప్రతిష్ఠాఖ్య కర్మణి మమ దేహేన్ద్రియ ఆత్మస్థలద్రవ్యశుద్ధ్యర్థం పంచగవ్యప్రాశనంకరిష్యే॥

శుద్ధప్రదేశమందు అష్టదళపద్మమునులిఖించి దానిపై వస్త్రమునుపరచి బియ్యము పోసి వాటిపైదర్భలనుపరచి...

శ్లో॥ గోమూత్రం మధ్యదేశేతు గోమయం పురతోన్యసేత్।
క్షీరం దక్షిణదేశేతు దధి పశ్చిమతోన్యసేత్।
ఆజ్య ముత్తర దేశేతు ఈశాన్యంతు కుశోదకమ్॥

Scanned by CamScanner

మంటపమునందు గోమూత్రమును మధ్యయందునూ, గోమయమును తూర్పుననూ, గోక్షీరమునుదక్షిణముననూ, గోదధినిపశ్చిమముననూ, ఆజ్యమును ఉత్తరముననూ, ఈశాన్యమున కుశోదకమునూఉంచి, ఈక్రిందిమన్త్రములచే గోమూత్రాదులనుఅభిమన్త్రించి, ప్రణవమన్త్రమును ఉచ్చరించుచూ ఒకపాత్రయందు వరుసగా కలుపవలెను.

**శ్లో॥ పవిత్రం త్రిషులోకేషు దేవతాభి రధిష్ఠితమ్।**
**వరుణశ్చైవ గోమూత్రే గోమయే హవ్యవాహనః।**
**దధ్నివాయుస్సముద్దిష్టః సోమః క్షీరే ఘృతే రవిః॥**

గోమూత్రమునందు వరుణుడునూ, గోమయమునందు అగ్నిదేవుడునూ, గోక్షీరమునందుసోముడునూ, గోదధియందువాయువునూ, గోఘృతమందురవియూ ఉందురు కనుక పంచగవ్యము మూడులోకములందునూ పవిత్రత కలిగించునదిగా ప్రసిద్ధిచెందినది.

**మంటపస్యమధ్యప్రదేశే గాయత్రీమంత్రేణ గోమూత్రంనిధాయ। వరుణ మంత్రేణావాహ్య ॥**

ఓం తత్సవితుర్వరేణ్యంభర్గోదేవస్య ధీమహి । ధియోయోనః ప్రచోదయాత్॥
ఓంఇమంమేవరుణశ్రుధీ హవమద్యాచమృడయ । త్వామవస్యురాచకే॥
గోమూత్రే వరుణమావాహయామి స్థాపయామిపూజయామి॥

**పూర్వే గంధద్వారామితి మంత్రేణ గోమయంనిధాయ । అగ్నిమావాహ్య।**

గన్ధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్।
ఈశ్వరీగ్ం సర్వ భూతానాం తామిహోప హ్వయేశ్రియమ్॥
అగ్నిందూతంవృణీమహే హోతారం విశ్వవేదసమ్। అస్యయజ్ఞస్య సుక్రతుమ్॥
గోమయే అగ్నిమావాహయామి స్థాపయామిపూజయామి॥

దక్షిణే ఆప్యాయస్వేతిమంత్రేణ క్షీరంనిధాయ । సోమమావాహ్య॥

ఆప్యాయస్వసమేతుతే విశ్వతస్సోమ వృష్ణియమ్। భవావాజస్య సంగథే॥
సోమోధేనుగ్ం సోమోఅర్వన్తమాశుగ్ం సోమోవీరంకర్మణ్యం దదాతు।
సాదన్యం విదథ్యగ్ం సభేయంపితుశ్రవణం యోదదాశదస్మై॥

గోక్షీరే సోమమావాహయామి స్థాపయామిపూజయామి॥

పశ్చిమే దధిక్రావుణ్ణోఇతిమంత్రేణ దధింనిధాయ। వాయుమావాహ్య॥

దధిక్రావుణ్ణోఅకారిషం జిష్ణోరశ్వస్యవాజినః। సురభినో ముఖాకరత్
ప్రణ ఆయూగ్ంషితారిషత్॥ తవవాయవృతస్పతే త్వష్టుర్జామాతరద్భుత।
ఆవాంస్యా వృణీమహే॥ గోదధ్యాం వాయుమావాహయామి స్థాపయామి పూజయామి॥

ఉత్తరే శుక్రమసీతి మంత్రేణాఽఽజ్యంనిధాయ। రవిమావాహ్య॥

శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవస్సవితోత్పునాత్వచ్ఛిద్రేణ పవిత్రేణ
వసో స్సూర్యస్యరశ్మిభిః ॥ ఉదుత్యంజాతవేదసం దేవంవహన్తికేతవః।
దృశేవిశ్వాయసూర్యమ్॥ గోఘృతే రవిమావాహయామి స్థాపయామి పూజయామి॥

దేవస్యత్వేతిమంత్రేణ కుశోదకంనిధాయ।గంగామావాహ్య॥

దేవస్యత్వాసవితుః ప్రసవేఽశ్వినోర్బాహుభ్యాం పూష్ణోహస్తాభ్యా మాదదే।
ఇమంమేగంగే యమునేసరస్వతి సుతుద్రిస్తోమగ్ం సచతాపరుష్ణియా।
అసిక్నియా మరుద్వృధే వితస్తయార్జీకీయే శృణుహ్యాసుషోమయా॥కుశోదకే
గంగాదిసర్వనదీతీర్థానావాహయామిస్థాపయామిపూజయామి॥ ఇత్యావాహ్య।
బ్రహ్మకూర్చేన త్రిరాలోడ్య॥

Scanned by CamScanner